

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన పవర్ స్వరం

అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 151 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 18 - 06 - 2023 ) పేజీలు : 7

# వారాహిపై వచ్చెను... పవనుడు...



* జయజయధ్వానాల మధ్య సాగిన శ్రీ పవన్ కళ్యాణ్ గారి యాత్ర
* జనసేన వారాహి విజయయాత్రలో సరికొత్త అంకం
* స్థానిక సమస్యలపై సంపూర్ణ అవగాహన కోసమే వారాహి యాత్ర
* మూడున్నరేళ్లలో ముచ్చటైన ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతాం
* జనసేన ప్రభుత్వంలో "సురక్ష ఆంధ్రప్రదేశ్" ను సాధించి తీరుతాం

న్యూస్ ( జనస్వరం ) : నభూతో నభవిష్యత్ అనేలా జనసేన వారాహి విజయయాత్ర ఘనంగా మొదలయ్యింది. అన్నవరం శ్రీ సత్యదేవుని ఆశీస్సులు స్వీకరించిన అనంతరం బుధవారం సాయంత్రం జన సంద్రం మధ్య వారాహి రథం తొలి విజయపు అడుగులు వేసింది. వారాహి విజయ యాత్రలో పాలు పంచుకునేందుకు తరలి వచ్చిన ఆశేషజన వాహిని అన్నవరం – కత్తిపూడి మధ్య జాతీయ రహదారిని ముంచెత్తడంతో వారాహి రథాన్ని కత్తిపూడి సభా ప్రాంగణానికి ముందుగానే పంపాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనంతరం అభిమానుల జయజయ ధ్వానాల నడుము శ్రీ పవన్ కళ్యాణ్ గారు సాయం సంధ్య వేళ అన్నవరం నుంచి భారీ ర్యాలీగా కత్తిపూడికి బయలుదేరారు. కత్తిపూడి బయలుదేరేందుకు రత్నగిరి నుంచి కిందికి దిగిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అన్నవరంలో వేలాదిగా తరలివచ్చిన జన సైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. వారాహి రథంపై సమరశంఖం పూరించడానికి బయలుదేరిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఆడపడుచులు హారతులు పట్టి ఆహ్వానం పలుకగా.. అన్నవరం నుంచి కత్తిపూడి వరకు వందలాది బైకులు, కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారికి ఇరువైపులా బారులు తీరిన జనసైనికులు దారి పొడుగునా పార్టీ జెండాలు రెపరెపలాడిస్తూ స్వాగతం పలికారు.

*** వారాహి విజయనాదం**

అన్నవరం నుంచి కత్తిపూడి వరకు రహదారి మొత్తం జనసేన శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు, బ్యానర్లతో నిండిపోయింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారి వారాహి యాత్రకు మద్దతుగా బుధవారం ఉదయం నుంచే రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జనసేన శ్రేణులు అన్నవరం చేరుకున్నాయి. మధ్యాహ్నానికే వారాహి సభా ప్రాంగణానికి వేలాదిగా జనసైనికులు తరలివచ్చారు. సభా ప్రాంగణానికి మొదట వారాహి రథం చేరుకోగానే పార్టీ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వారాహి విజయోస్తు అంటూ విజయనాధం చేశారు. సభా ప్రాంగణానికి ఏర్పాటు చేసిన ప్రాంతంలో రహదారితో పాటు చుట్టు పక్కల భవనాలను కూడా జనప్రవాహం ముంచెత్తింది.

*** జనసేనానికి శుభం.. శుభం..**

వారాహి రథాన్ని అధిరోహించడానికి వచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కత్తిపూడి సభా ప్రాంగణం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. పార్టీ అధినేత రాకకు సూచకంగా పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు. కత్తిపూడి పై వంతెన నుంచి అభిమానులు కురిపించిన పూల వర్షంలో తడిసి ముద్దయ్యారు. మధ్యాహ్నం నుంచే వేదిక వద్ద మోత మోగించిన కేరళా డప్పు, నృత్య కళాకారులు జనసేనానిని ఆహ్వానించారు. అనంతరం అచ్చ తెలుగు సంప్రదాయంలో మంగళవాద్యాల నడుమ సుమారు 50 మంది ఆడపడుచులు గుమ్మడి కాయలతో హారతులు పట్టి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి దిష్టి తీసి వారాహి వైపు దారి చూపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కదిలిన జనసేనానికి శుభం కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆడపడుచుల ఆత్మీయ స్వాగతాన్ని స్వీకరించిన ఆయన వేలాది మంది జనసైనికుల కేరింతల మధ్య వారాహి రథాన్ని అధిరోహించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారితో పాటు పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు సభా ప్రాంగణానికి తరలివచ్చారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నేతలతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, నియోజవకర్గాల ఇంఛార్జులు, రాష్ట్ర, జిల్లాల కార్యవర్గ సభ్యులు తరలి వచ్చి జనసేన వారాహి విజయయాత్ర తొలి అడుగు ఘనంగా వేసేలా తమ వంతు కృషి చేశారు.

## పిఠాపురంలో జనవాణి – జనసేన భరోసాకు సమస్యల వెల్లువ



న్యూస్ ( జనస్వరం ) : ఏలేరు, సుద్దగడ్డ ఆధునీకరణను పాలకులు అటకెక్కించేశారు.. అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టితో రైతులు, గొల్లప్రోలు మండల పరిధిలో పలు గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.. ఉన్న పళంగా వరదలు వస్తే సుమారు 6 వేల మంది ప్రజలు కట్టుబట్టలతో రోడ్డున పడాల్సి వస్తోంది.. ఓ ముంపు బాధితుడి ఆవేదన ఇది... ఏలేరు ఆధునీకరణ పేరిట భూ సేకరణకు నోటిఫికేషన్ జారీ చేశారు. పరిహారం అడుగుతుంటే ఇప్పుడు నోటిఫికేషన్ గడువు ముగిసిందంటున్నారు.. మరో నిర్వాసితుడి వ్యధ.. మత్స్యకారుల్ని ముందుకు నడిపిస్తానన్న ముఖ్యమంత్రి మా జీవితాలను ఏడెనిమిది అడుగులు వెనక్కి పోయేలా చేశారు.. సముద్రపు కోతకు బలవుతున్న ఉప్పాడ తీర ప్రాంత వాసుల గోడిది.. విద్యాలయాల్లో గంజాయి మాఫియా రాజ్యమేలుతోంది సర్.. ఇంకో యువకుడి మనోవేదన.. దివ్యాంగుల పట్ల పాలకులు చులకన భావంతో ఉన్నారు సర్.. మాకు జనసేన నుంచి భరోసా కావాలి.. దివ్యాంగుల వేదన... శ్మశానం లేక రోడ్డు పక్కనే అంత్యక్రియలు చేసుకోవాల్సి వస్తోంది సర్.. జనసేన వారాహి విజయ యాత్రలో భాగంగా గురువారం మధ్యాహ్నం పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ నిర్వహించిన జనవాణి – జనసేన భరోసా కార్యక్రమంలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలు జడివానలా వెల్లువెత్తాయి. శ్రీ పవన్ కళ్యాణ్ తో స్వయంగా తమ సమస్యలు చెప్పుకొనేందుకు ప్రజలు తరలివచ్చారు. పిఠాపురం నియోజకవర్గ పరిసరాల నుంచి వివిధ సమస్యలపై 34 మంది అర్జీలు సమర్పించారు.



దురదృష్టవశాత్తూ ప్రమాదాల్లో మృతిచెందిన క్రియాశీలక జనసైనికులకు నివాళులు అర్పించిన జనసేనాని పవన్ కళ్యాణ్ గారు.

# ‘షాక్‘ల సర్కారు వైకాపా!

## ఎడిటోరియల్





* **విద్యుత్ వినియోగదారుల గగ్గోలు**
* **రకరకాల ఛార్జీలతో బండబాదుడు**
* **ఏటా రూ. 11,270 కోట్ల అదనపు వసూళ్లు**
* **పేద, మధ్యతరగతి వారిపై మోయలేని భారం**

ప్లగ్ సాకెట్లో వేలు పెడితే కరెంటు షాక్ కొడుతుందని అందరికీ తెలుసు... కానీ వైకాపాకి ఓటేస్తేనే షాక్ కొడుతుందని ఇప్పుడిప్పుడే తెలుస్తోంది! ఎందుకంటే వైకాపా ప్రభుత్వం కొలువైన దగ్గర నుంచి విద్యుత్ బిల్లులు నానాటికి పెరుగుతూ షాక్‌ల మీద షాకులిస్తూనే ఉన్నాయి. కొలువైన దగ్గర నుంచి ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన వైకాపా ప్రభుత్వం నిర్వాకంతో ఇప్పటికే సతమతమవుతున్న జనం, బిల్లుల్లో రకరకాల పేర్లతో విధిస్తున్న అదనపు వాయింపులతో గగ్గోలు పెడుతున్నారు. ట్రూ అప్, ఇంధన సర్దుబాటు, విద్యుత్ సుంకం, కస్టమర్ ఛార్జీలు... ఇలా పేరేదైతేనేం, వేర్వేరు రూపాల్లో పడుతున్న వడ్డనల వల్ల కరెంటు బిల్లులు ఈ నాలుగేళ్లలో నానాటికీ పెరిగిపోతున్న నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలకు వైకాపా ప్రభుత్వానికి ఓటేయడమే, హైటెన్షన్ వైరును పట్టుకున్నంత షాక్ కొడుతోందని అర్థమవుతోంది.

ఇలా అదనపు సుంకాలతో విద్యుత్ వినియోగదారులపై పడుతున్న భారం ఎంతో తెలుసా? ఏటా సుమారు రూ. 11,270 కోట్లు!

ఇక్కడితో కూడా ఆగేలా లేదు వైకాపా ప్రభుత్వం. గృహ వినియోగదారులకు రూ. 13 వేల కోట్లు, వ్యవసాయ మోటార్లకు రూ. 6,888 కోట్ల వ్యయంతో స్మార్ట్ మీటర్లను అమర్చబోతోంది కూడా. అంతేకాదు ఇలా గృహ వినియోగదారులకు అమర్చే స్మార్ట్ మీటర్ల వ్యయాన్ని కూడా వారి నుంచే వసూలు చేయనుంది. అంటే వాటిని అమర్చాక వచ్చే బిల్లుల్లో స్మార్ట్ మీటర్ ఛార్జీ కూడా అదనంగా చేరుతుందన్నమాట. మరి వ్యవసాయ మోటార్లకు అమర్చబోయే స్మార్ట్ మీటర్ల భారం సంగతేంటి? దాన్ని సైతం ట్రూఅప్ ఛార్జీల రూపంలో మళ్లీ జనం మీదనే రుద్దనుంది. వినియోగించుకున్న కరెంటుకు బిల్లు కట్టడంతో పాటు ఇలా రకరకాల ఛార్జీలను సైతం భరించాల్సిరావడాన్ని మించిన భయంకరమైన ‘షాక్‘ జనానికి ఏముంటుంది?

‘‘ఒకసారి పవర్ ఇచ్చి చూడండి. నా పవర్ ఏంటో చూపిస్తా’’ అంటూ వైకాపా అధినేత జగన్ పాదయాత్రల సందర్భంగా రకరకాల వాగ్దానాలతో ఊరిస్తూ ఊరూరా తిరిగినప్పుడు నమ్మిన జనం ఇప్పుడు ఆ మాటలకు అర్థం ఇదా అని వాపోతున్నారు. ఇప్పటికే ఆస్తి పన్ను, చెత్త పన్ను, ఆర్టీసీ ఛార్జీల పెంపు వల్ల సతమతమవుతున్న ప్రజలు ఇప్పుడు కొత్తగా విద్యుత్ ఛార్జీల మోతను కూడా భరించాల్సి వస్తోంది.

“జగన్ ప్రభుత్వం ఇచ్చే అన్ని పథకాల డబ్బు, ఏడాది కరెంటు బిల్లులకే సరిపోనంత స్థాయిలో విద్యుత్ బిల్లులు రావడం దారుణం’’ అంటూ సామాన్యులు కూడా బాహాటంగానే విమర్శలు సంధిస్తున్నారు.

రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి ఛైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి, 2021-22 టారిఫ్ ఆర్డర్‌ను ప్రకటించే సమయంలో చేసిన వ్యాఖ్యలు కూడా పుండు మీద కారం జల్లినట్టుగా ఉండి, జగన్ సర్కార్ నైజాన్ని చాటే విధంగానే ఉన్నాయి.

“పెట్రోలు ధరలు పెరగలేదా? గ్యాస్ ధర పెరగలేదా? అవి భారం కాదా?’’ అంటూ వ్యాఖ్యానించడమే కాదు, ‘‘అటు సంస్థలను కాపాడుకుంటూనే ఇటు వినియోగదారులపై కూడా భారం పడకుండా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఎంతో కొంత ఛార్జీల పెరుగుదలను ప్రజలు అంగీకరించాలి’’ అంటూ ముందుగానే హెచ్చరిక సూచనలు చేశారు. ఆ వ్యాఖ్యల ఫలితాన్ని ప్రజలు ఇప్పుడు అనుభవిస్తున్నారనడంలో సందేహం లేదు.

ఉదాహరణగా చూడాలంటే... 2019లో విజయవాడలో 0-75 యూనిట్లు వాడిన వినియోగదారుడి నుంచి సగటున యూనిట్‌కు రూ. 1.83 వంతున వసూలు చేస్తే, అదే కనెక్షన్‌పై 2023 మే నెల వాడకం బిల్లులో ఒక్కో యూనిట్‌కు రూ. 3.51 వంతున కట్టాల్సి వచ్చింది. అంటే యూనిట్‌కు రూ. 1.68 అదనపు భారమన్నమాట. ఇందులో శ్లాబుల మార్పు, టారిఫ్‌ల పెంపు, స్థిర ఛార్జీల వల్ల 86 పైసలు పెరగ్గా... ట్రూఅప్, సర్దుబాటు ఛార్జీల రూపంలో మరో 82 పైసల భారం పడింది. కేవలం రెండు లైట్లు, ఒక ఫ్యాన్ వాడే పేద కుటుంబం కూడా నెలకు 75 యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తుంది. వారిపై కూడా నెలకు రూ. 126 వంతున

ఏటా రూ.1512 భారం అదనంగా పడుతోందంటే వైకాపా ప్రభుత్వం ఎలాంటి షాకులిస్తోందో వేరే విడమర్చి చెప్పక్కర్లేదు. మే నెలలో వచ్చిన విద్యుత్ బిల్లులను పరిశీలిస్తే, ఒక ట్రూఅప్‌తో పాటు రెండు సర్దుబాటు ఛార్జీలు ఉన్నాయి. అవేంటని చూస్తే... 2014-19లో వాడిన కరెంటుకు ట్రూఅప్, 2021-22తో పాటు 2022-23లోని ఏప్రిల్ నెలకు సంబంధించిన సర్దుబాటు ఛార్జీలు కూడా ఉన్నాయని తేటతెల్లమవుతోంది.

మరో ఉదాహరణ చూడాలంటే నెలకు 400 యూనిట్లు వాడే వినియోగదారులకు 2019లో ఒక్కో యూనిట్‌పై సగటున రూ. 6.08 వంతున రూ.2432 బిల్లు వచ్చేది. అదే కనెక్షన్‌పై ఇప్పుడు యూనిట్‌కు సగటున రూ. 7.76 వంతున రూ 3,104 బిల్లు వచ్చింది. ఇలా ప్రతినెల అదనపు వసూళ్లను లెక్కేస్తే ఏడాదికి పడే భారం రూ.8,064 అవుతోంది.

*** అధిక భారం సామాన్యులపైనే...**

రాష్ట్రంలో ఇదివరకు కనీస విద్యుత్ వినియోగం పరిమితి 50 యూనిట్ల దాకా ఉండేది. వైకాపా ఆధ్వర్యంలో దాన్ని కేవలం 30 యూనిట్లకే పరిమితం చేశారు. అంటే పేద ప్రజలు రోజుకు కేవలం ఒక యూనిట్ మాత్రమే వాడుకోవాలన్నమాట. అసలే వేసవి కాలం కావడంతో ఫ్యాన్ వేసుకోవాలన్నా, బల్బు వెలిగించుకోవాలన్నా సామాన్యులు ఆలోచించుకోవలసిందే. ఈ 30 యూనిట్ల వరకు ఉన్న ఛార్జీని సైతం అమాంతం యూనిట్‌కు రూ.1.90 చొప్పున పెంచేశారు. ఓ సామాన్య కుటుంబం 75 యూనిట్ల లోపు విద్యుత్‌ను వినియోగిస్తే, మొదటి 30 యూనిట్లకు రూ.1.90 వంతున, ఆపై 31 నుంచి 75 యూనిట్ల వరకు యూనిట్‌కు రూ. 3 రూపాయల వంతున వసూలు చేస్తారు. పైగా ఇదివరకు అమలులో ఉన్న కేటగిరీలను ఎత్తి వేసి ఆరు శ్లాబులను ప్రకటించారు. ఆ ప్రకారం 76 నుంచి 125 యూనిట్లు వాడే వారు ఇకపై యూనిట్‌కు రూ.4.50లు; 126 నుంచి 225 యూనిట్లు వాడే వారు యూనిట్‌కు రూ.6లు; 226 నుంచి 400 యూనిట్లు వాడేవారు యూనిట్‌కి రూ.8.75లు; ఆపై వాడేవారు యూనిట్‌కు రూ.9.75లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ శ్లాబులను గమనిస్తే అధిక భారం మోసేది సామాన్యులు, మధ్యతరగతి వారేనని అర్థమవుతోంది.

*** ఏదో ఒక పేరుతో వడ్డన**

వైకాపా అధికారంలోకి వచ్చాక శ్లాబులు మార్చేయడం, ఛార్జీలు పెంచడంతో పాటు ట్రూఅప్, సర్దుబాటు పేర్లతో సాగిస్తున్న వసూళ్ల వల్ల ఈ ఆర్థిక సంవత్సరాన్ని తీసుకున్నా సుమారు రూ. 11,270 కోట్ల అదనపు భారం ప్రజలపై పడింది. 2021-22 టారిఫ్ ఆర్డర్‌లో నెలకు 500 యూనిట్ల వినియోగం దాటిన 1.4 లక్షల కనెక్షన్లపై యూనిట్‌కు అదనంగా 90 పైసలు వడ్డించారు. దీని వల్ల ఏడాదికి రూ.1200 కోట్ల భారాన్ని వినియోగదారులు భరించాల్సి వస్తోంది.

అలాగే 2021 ఏప్రిల్ నుంచి గృహ విద్యుత్ కనెక్షన్లపై కిలోవాట్‌కు రూ.10 వంతున స్థిరఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ భారం రూ. 300 కోట్లకు సమానం.

శ్లాబుల మార్పు, టారిఫ్‌ల సవరణ వల్ల ఏటా రూ.1400 కోట్ల భారాన్ని ప్రజలు మోస్తున్నారు. 2022 మే నుంచి వాణిజ్య, పారిశ్రామిక కనెక్షన్లకు సుకం కింద వసూలు చేసే 6 పైసలను ఒకేసారి రూపాయికి పెంచారు. దీని భారం ఏటా రూ. 2600 కోట్లు.

అలాగే 2014-19 మధ్య కాలంలో విద్యుత్ కొనుగోలు వ్యయానికి, ఛార్జీలకు మధ్య వ్యత్యాసాన్ని పూడ్చేందుకు ప్రజలపైనే భారం మోపారు. 2022 జులై నుంచి 25 నెలల పాటు రూ. 2910.74 కోట్లు వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దాని ఫలితం ఈ ఏడాది రూ. 1397 కోట్లకు సమానం. అక్కడితో ఆగలేదు... 2021-22 ఆర్థిక సంవత్సరానికి రూ.3,082.99 కోట్ల ఇంధన సర్దుబాటు ఛార్జీల వసూలును గత ఏప్రిల్ నుంచి డిస్కంలు ప్రారంభించాయి. ఇంకా 2023-24 ఆర్థిక సంవత్సరం నుంచి ఇంధన సర్దుబాటుకు కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఒక నెలలో సర్దుబాటు ఛార్జీలను తర్వాతి నెల బిల్లులోనే వసూలు చేస్తారు. అందుకనే ఒక్క మే నెల బిల్లులను బట్టి చూస్తేనే వినియోగదారులపై రూ. 250 కోట్ల భారం పడింది.

“పాదయాత్రలో జగన్ మెరమెచ్చు మాటలు విని ఫ్యాన్ గుర్తుకు ఓటేసిన పాపానికి ఇప్పుడు ఇంట్లో మా ఫ్యాన్ మేం వేసుకోలేని పరిస్థితికి వచ్చాం” అంటూ రాష్ట్ర వ్యాప్తంగా జనం బాహాటంగానే విమర్శిస్తున్నారు. చెప్పేదొకటి, చేసేదొకటిగా ముందుకు సాగుతున్న జగన్ ప్రభుత్వానికి ఇలాంటి విమర్శలు, ఆరోపణలే కాదు, సామాన్యుల నిట్టూర్పులు, మూలుగులు సైతం వినపడవనేది జగమెరిగిన సత్యమే!

- జనసేన అస్త్ర






కుప్పలు కుప్పలుగా వైయస్ జగన్ చేసిన తప్పులు

వైసీపీ నాయకులు, ఈ ముఖ్యమంత్రి చేసే తప్పుల గురించి, అవినీతి గురించి ఎన్నో ఫైల్స్ చదివి చదివి అలుపొచ్చింది, అన్ని తప్పులు చేశారు.


# సర్వేపల్లి నియోజకవర్గంలోని అక్రమ గ్రావెల్ రవాణా అరికట్టాలి



**సర్వేపల్లి, (జనస్వరం)** : సర్వేపల్లి నియోజకవర్గంలోని అక్రమ గ్రావెల్ రవాణా అరికట్టాలంటూ సర్వేపల్లి నాయకుడు బొబ్బేపల్లి సురేష్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజ వనరులే కేంద్రంగా, అధికారమే అనుమతులుగా, అక్రమార్జనే లక్ష్యంగా ప్రకృతి వైపరీత్యాలను, ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా మట్టి, ఇసుక, గ్రావెల్ తవ్వి ఈ వైసీపీ నాయకులు అడ్డువచ్చిన పేదలను పార్టీ నాయకులపై అక్రమంగా కేసులు బనాయించే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కోవూరు, సర్వేపల్లి, గూడూరు సహా రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులు ఇదే పనిలో ఉన్నారు. ఎన్నిసార్లు మైనింగ్ అధికారులకు గాని కలెక్టర్ కార్యాలయంలో గాని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. అదను చూసుకొని రాత్రులు అక్రమ రవాణా జరుగుతుంది. జనసేనపార్టీ తరపున ప్రతి నియోజకవర్గంలోని ఇసుక ట్రావెల్ సిలికాన్ అక్రమ రవాణాను అరికట్టేందుకు నిలదీసేందుకు జనసైనికులు రెడీగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు మేలుకొని అక్రమ తవ్వకాలకు స్వస్తి చెబితే బాగుంటుంది. నాలుగు సంవత్సరాలలో 40 సంవత్సరాలు సరిపడా అక్రమ సంపాదన మూట కట్టుకున్నారు. ప్రజా ప్రభుత్వం జనసేనపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మీరు చేసిన అక్రమాలు అన్నిటికి సమాధానం చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సర్వేపల్లి నాయకుడు బొబ్బేపల్లి సురేష్, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, రవికుమార్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, రాజా, ఖలీల్, ప్రసన్న, మౌనిష్, హేమంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో వెహికల్ పార్కింగ్ ఛార్జీలు ఎందుకు?

**విజయనగరం, (జనస్వరం)** : విజయనగరం జిల్లాలో గల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, మాత శిశు ఆరోగ్య కేంద్రం (ఘోష ఆసుపత్రి) లో వచ్చే పేద మధ్య తరగతి పేషంట్స్ వద్ద వెహికల్ పార్కింగ్ చార్జెస్ కలెక్ట్ చేస్తున్నారు. ఈ విషయంపై జనసేన పార్టీ యువ నాయకుడు హుస్సేన్ ఖాన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చక్రవర్తి విజయనగరం జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీ రాజ్, మెరక ముడుదాం మండల అధ్యక్షులు రౌతు కృష్ణవేణి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ విధానంలో బెల్లం తయారు చేసిన రైతులను ఆదుకోండి



**బొబ్బిలి, (జనస్వరం)** : విజయనగరం జిల్లా, బొబ్బిలి నియోజకవర్గంలో సేంద్రియ విధానంలో బెల్లం తయారు చేసిన రైతులను ఆదుకోండి అంటూ జనసేనపార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరి, జిల్లా నాయకత్వం నేతృత్వంలో కోమటిపల్లి మరియు ముగడ గ్రామాల రైతులు విజయనగరం కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. బెల్లం తయారు చేసి 6 నెలలు గడుస్తున్నా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం టిటిడి బోర్డ్ మరియు జిల్లా అధికార యంత్రాంగం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, మంత్రి బొత్స మరియు స్థానిక MLA చినప్పలనాయుడు మాకేంటి సంబంధం మీరు టీటిడితో మాట్లాడుకోండని రైతులకు జవాబివ్వడం చాలా హాస్యాస్పదంగా ఉందని, జిల్లా చైర్ పర్సన్ చిన్న శ్రీను గవర్నమెంట్ కొనలేదు గాని ప్రైవేట్ వ్యక్తులకు చెప్పి ఏదోక ధరకు అమ్మి పెడతా అనడం ఎంత భాద్యతా రాహిత్యమో ఈ ప్రభుత్వం తెలుసుకోవాలని రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు, జిల్లా నాయకులు మత్రాపు సురేష్, గురాన అయ్యలు, ఆదాడ మోహన్ దుయ్యబట్టారు. ఈ బెల్లం కొనుగోలు మరో 3 రోజులు వ్యవధిలో కొనుగోలు చెయ్యాలి, లేదంటే ప్రభుత్వమే భాద్యత వహించి రైతుల వద్ద నిల్వ ఉన్న బెల్లాన్ని తీసుకెళ్లి ఏదైనా కోల్డ్ స్టోరేజ్ నిల్వ చేసి అమ్మకం జరపాలని, రైతులకు ప్రకటించిన కేజీ 80/- ధరలనే డబ్బులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. లేనియెడల 3 రోజుల తర్వాత రైతులతో పాటుగా జనసేన పార్టీ తరపున మేము కూడా ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటామని మేడియా ముఖంగా వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. కేవలం 40 లక్షలు విలువ కలిగిన 50 టన్నుల బెల్లాన్నే ఈ వైసిపి ప్రభుత్వం కొనుగోలు చెయ్యలేకపోతే, ఇక రైతులకు ఏ విషయంలో మీరు మేలు చేస్తున్నట్టు, మీ స్టిక్కర్లకి మీటింగులకి ప్రచారాలకి కొన్ని వందల కోట్లు ప్రజా ధనాన్ని దుబారా చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి రైతుల కన్నీరు కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బెల్లం రైతులు, వీరమహిళ విభాగం ఉత్తరాంధ్ర కోర్డినేటర్ తుమ్మి లక్ష్మి, జిల్లా నాయకులు మిడతాన రవి, సంచాన గంగాధర్, తుమ్మగంటి సూరినాయుడు, పోతల శివ శంకర్, వెంకట రమణ, రమేష్ రాజు, చీమల సతీష్, మండల అధ్యక్షులు రౌతు క్రిష్ణవేణి, విసనగిరి శ్రీను, పతివాడ క్రిష్ణవేణి, యర్నగుల చక్రవర్తి, రాజారావు, ప్రకాష్, శంకర్, నరసింగరావు, వెంకటేష్, హుస్సేన్ ఖాన్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పతనం కూడా కత్తిపూడి సభ నుంచే ఆరంభం అవుతుంది



విజయవాడ ( జనస్వరం ) : జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన వారాహి యాత్ర విజయవంతం కావాలని ఘాట్ రోడ్డు ఎంట్రన్స్, టోల్ గేట్ వద్ద ఉన్న కామధేను అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది అనంతరం వారాహి యాత్ర కి సంబంధించి పోస్టర్ రిలీజ్ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా పోతిన మహేష్ గారు మాట్లాడుతూ ఈనెల 14 తారీకు నుంచి పవన్ కళ్యాణ్ గారు చేపట్టబోయే వారాహి యాత్ర విజయవంతం కావాలని అదేవిధంగా ప్రజా సమస్యలు తీరాలని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని ఈ రాష్ట్రానికి రాజధాని రావాలని వైసిపిముక్తాంధ్ర ప్రదేశ్ కేవలం పవన్ కళ్యాణ్ గారు వల్లే సాధ్యమని ఎప్పుడైతే ఈ రాష్ట్రం నుంచి వైసీపీ ప్రభుత్వాన్ని పారద్రోలతామో అప్పుడే ఈ రాష్ట్రంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అవినీతి పూర్తిస్థాయిలో ప్రక్షాళన జరుగుతుంది అని అదే విధంగా ఈ రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు వస్తాయని తద్వారా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే గొప్ప సంకల్పంతో పవన్ కళ్యాణ్ గారు చేపట్టినటువంటి వారాహి యాత్ర విజయవంతం కావాలి అమ్మవారి పాదాలు చెంత 108కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని, వారాహికి ఎటువంటి అడ్డంకులు అవాంతరాలు ఉండకూడదని యాత్ర సజావుగా సాగాలని అమ్మవారిని జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు మనస్ఫూర్తిగా ప్రార్థించామని అదేవిధంగా మాతో పాటుగా శైవ క్షేత్రం నుంచి స్వామీజీలు వచ్చి పవన్ కళ్యాణ్ గారి యాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని వారికి మా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అదేవిధంగా రాష్ట్రంలో వైసిపి నాయకులు సభలు సమావేశాలు పెట్టుకున్నప్పుడు లేనటువంటి ఆంక్షలు జనసేన పార్టీ నాయకులు సమావేశాలు పెట్టినప్పుడు ఎందుకు గుర్తుకొస్తున్నాయని మీరు ఈ సమయంలో సెక్షన్ 30 అమల్లోకి తీసుకొచ్చినంత మాత్రాన ఈ యాత్రకు ఎటువంటి అడ్డంకులు సృష్టించలేరని జనసేన సైనికులకి నాయకులకి వీర మహిళలకి పోలీసులంటే భయం లేదని జైళ్లు అంటే ఆందోళన లేదని కత్తిపూడి సభకి ఎటువంటి అడ్డంకులు సృష్టించిన వాటిని దాటుకుని లక్షలలో వెళ్లి వారాహి యాత్రను విజయవంతం చేస్తాం కూని చెయ్యాలని చూస్తే ఉపేక్షించేది లేదని మీరు జీవో నెంబర్ ఒకటి తీసుకొస్తే హైకోర్టు కొట్టేసిందని మీరు ఇవన్నీ మర్చిపోయి నియంతృత్వ పాలన చేయాలనుకుంటే మీరు మీకు ఇచ్చినటువంటి ఐదేళ్ల పరిపాలన గడువు పూర్తి కాకముందే ప్రజా వ్యతిరేకత వస్తుందని ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాని మాట్లాడడం జరిగింది.

# పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకో, లేదంటే తాట తీసి దేహశుద్ధి చేస్తాం



**ధర్మవరం ( జనస్వరం )** : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ నిన్నటి రోజు వైసీపీ మంత్రులు పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలని లేకుంటే నీకు తాట తీసి దేహశుద్ధి చేయాల్సి వస్తుందని అలాగే పవన్ కళ్యాణ్ రెండు చెప్పులు ఓ బందరు కోతి ఎత్తుకెళ్లిందని అది గూడచారి వర్గాల ద్వారా తెలిసిందని హేద్దేవా చేశారు. గుడివాడ రౌడీ అంటూ సుమలత గెలిచిన చోట మీ జగన్ రెడ్డి లాంటి దుర్మార్గమైన వ్యక్తులు ఆ రాష్ట్రాల్లో లేరు కాబట్టే గెలిచారని పేర్కొన్నారు అలాగే ఈ దుర్మార్గాలను ఎదుర్కొని ఈ రాష్ట్రాన్ని కాపాడాలంటే ఏకైక వ్యక్తి అది ఒక్క పవన్ కళ్యాణ్ నే అని ప్రజలంతా పవన్ కళ్యాణ్ ను ఆశీర్వదించి 2024 లో జనసేనకు పట్టం కట్టాలని తెలియజేశారు.

## ఎర్రిబాగులోడు కోవూరు పెద్దమనిషి ప్రసన్న.. బందరు పెద్ద పిచ్చోడు పేర్ని నాని..



**నెల్లూరు ( జనస్వరం )** : కోవూరు కలుజు పై బ్రిడ్జి నిర్మాణం చేపడతానని తెలిపిన ప్రసన్న దానిని పట్టించుకోవడం మర్చిపోయాడు.. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకల కిషోర్ ఉపాధ్యక్షుడు సుధీర్ మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారు మీటింగ్ స్టార్ట్ అవ్వగానే మాకంటే ఎక్కువ ఇంట్రెస్ట్ గా మీరు వింటారని వెంటనే ప్రెస్ మీట్ లు పెట్టి పాయింట్ టు పాయింట్ విమర్శిస్తారు. అనుచరులు వందల కోట్లు మునిగిపోతుంటే గమనించుకొని ఎర్రిబాగుల ప్రసన్న కి వారాహి చూసి మతిభ్రమించినట్లు ఉంది. ఈ పెద్ద మనిషి ప్రసన్న కోవూరు కలుజుపై బ్రిడ్జి నిర్మాణం చేపడతానని ఎన్నికలప్పుడు వాగ్దానం ఇచ్చి మాట తప్పుతాం మెడం తిప్పుతాం అనే తమ నానుడి నాచరించాడు. వరదలప్పుడు దీని పై గతం లో ప్రాణనష్టం కూడా జరిగిన సంగతి విధతమే. మొన్ననేగండవరంలో 200 మంది పేదలకు ఇల్లు పట్టాలిచ్చారు. కనీసం సర్వే లేదు హద్దులు లేవు రెండు ఎకరాలు దాదాపుగా 200 మందికి పంచి ఇచ్చారు అంటే ఒక్కొక్క మనిషికి రోడ్లు అవి పోను 5 అంకణాలు లోపు ఉండే పరిస్థితి. అనేక ఎకరాలకు పొలాలకు నీరుందించే కోవూరు మల్దేవు గుర్రపు డెక్కలతో నిండిపోయి నీటి పకరుదల లేక ఇబ్బందిగా ఉంటే, పూడిక పనులు కూడా చేయించలేరు. వీటి గురించి ఏమన్నా ప్రశ్నిస్తే అనుచరులు వచ్చి ఎకరానికి ఎకరానికి ఎన్ని సెంట్లు, సెంటుకి ఎన్ని అంకణాలు నేను ప్రశ్నిస్తారు కానీ అవసరమైన పనులు మాత్రం చేయరు. పేపర్ ఒకటి తీసుకొని పవన్ కళ్యాణ్ గారి మీటింగ్ స్టార్ట్ చేయంగానే ఎక్కడెక్కడ వక్రీకరించగలం అని వెతుక్కునే తిక్కలోడు. ప్రజలు రేషన్ కార్డుల కోసం పడే ఇబ్బందులు చూడలేక మ్యారేజ్ అయిన ప్రతి ఒక్కరికి రిజిస్టర్ ఆఫీస్ లో రేషన్ కార్డు ఇప్పిస్తానని పవన్ కళ్యాణ్ గారు చెప్తే. మా పిచ్చోడికి కొన్ని రకాల ప్రభుత్వ హక్కులకు కొన్ని అవసరాలకు మ్యారేజ్ రిజిస్టర్ సర్టిఫికెట్ తీసుకుంటారని..అది రిజిస్టర్ ఆఫీస్ లో ఇస్తారని తెలిసినట్లు లేదు. రేషన్ కార్డులు మ్యారేజ్ అయిన తక్షణమే ఇప్పిస్తానన్న మాట ఎక్కినట్టు లేదు ఈడికి. ప్రతి పాయింట్ రాసుకుని చదువుకున్న పిచ్చోడు ప్రతి నియోజకవర్గంలో 500 మందికి 10 లక్షల రూపాయలు స్వయం ఉపాధికి రుణాలు కలిపిస్తానన్నారు దాని గురించి ఏం మాట్లాడుతారో తెలపాలి.. ఒక చెప్పుకు మరో చెప్పు చూపించి డబల్ గా ఏడుస్తున్న పేర్ని నాని చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు ఇచ్చిన 30 కోట్లకు డబల్ 60 కోట్లు నీవు గాని నీ ప్రభుత్వం గానీ ఇవ్వగలరేమో ఆలోచించుకోవాలి. అదే శ్రద్ధ తో చక్కగా మీ మేనిఫెస్టో పక్కన పెట్టుకొని ఏమేమి చేయలేకపోయాం చూసుకుంటే మంచిది... మద్యపానం పూర్తిగా నిషేధం కరెంటు చార్జీలు అసలు తగ్గించటం, సిపిఎస్ రాగానే రద్దు చేస్తాం లాంటి హామీలు ఎన్నో ఉన్నాయిహరాజధాని లేకుండా పరిపాలన సాగించిన ఏకైక ముఖ్యమంత్రి మీ జగన్మోహన్ రెడ్డి అని కూడా చరిత్రలో నిలిచిపోతుంది. ఇంకా వాగుతూ కాపులను మోసం చేస్తున్నాడు పవన్ కళ్యాణ్ అన్నారు కాపులు...వారొక్కరు ఓటేస్తే ఆయన సీఎం అవరు అనేది ఈ పిచ్చోడికి తెలియకపోవచ్చు. గత ప్రభుత్వాలు ఎంతో కొంత ఐదు పర్సెంట్ ఇస్తామని చెప్పిన కాపు రిజర్వేషన్ అస్సలు వీలు కాదని కరాఖండిగా చెప్పిన జగన్మోహన్ రెడ్డిని కాపులు ఎందుకు నమ్మాలో తెలపాలి. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్, శ్రీనివాస రెడ్డి, అల్తాఫ్, పవన్, వర్షన్, సాయి, షారూ, కాసిఫ్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేర్ని నాని ఫోటోకు చెప్పులు దండవేసి ఆగ్రహం వ్యక్తం చేసిన జనసేన నాయకులు



**విజయనగరం ( జనస్వరం )** : వైఎస్సార్సీపీ మాజీ మంత్రి పేర్ని నాని పవన కళ్యాణ్ పై చెప్పులు చూపించి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఉదయం జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు నేతృత్వంలో పేర్ని నాని ఫోటోకు చెప్పులు దండవేసి, పేర్ని నాని మాటలు వెనక్కి తీసుకోవాలని,నానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక ఆర్. టి.సి. కాంప్లెక్స్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ మాజీ మంత్రి పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలని,లేని పక్షంలో చెప్పుల వర్షంతో నాని ని ముంచుతమాని గట్టిగా హెచ్చరించారు. ముందుగా పవన్ కళ్యాణ్ ఏ సందర్భంలో వైసీపీ నాయకులకు చెప్పు చూపించారో తెలుసుకోవాలని, పవన్ ను రెచ్చగొట్టేందుకు దత్తపుత్రుడని,ప్యాకేజీ స్టార్ అని ఊరకుక్కల్లా వైసీపి నాయుకులంతా తప్పుడు వ్యాఖ్యలు చేయడం వలనే పవన్ కళ్యాణ్ ఆరోజు అధారం లేకుండా తప్పుడు కూతలు కూస్తే చెప్పుతో కొడతామని అన్నారు. పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో కౌలు రైతులకు కోట్లాది రూపాయలు సహాయం చేస్తున్నారని, ఎప్పుడూ దమ్ముకోసం మాట్లాడే ఈ దమ్మున్న వైసీపీ నాయకులు పవన్ సహాయంలో కొంతైనా చేసి దమ్మున్న నాయకులమని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఆదాడ మోహనరావు, జనసేన ఝాన్సీ వీర మహిళ మాతా గాయిత్రి,నాయకులు వంక నరసింగరావు,దంతులూరి రామచంద్ర రాజు, త్యాడ రామకృష్ణారావు(బాలు), ఎల్.రవితేజ, ఎంటి రాజేష్, పిడుగు సతీష్, పి.రవీంద్ర, తోటపాలెం వాసు, ఎం. పవన్ కుమార్, వి.ననీన్ కుమార్, సాయి, భార్గవ్, అభిలాష్ , అప్పలనాయుడు, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేర్ని నాని ముందు బందరు పోర్ట్ నిర్మాణం పూర్తి చేయ్



**పాలకొండ, (జనస్వరం)** : శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స. పుండరీకం మాట్లాడుతూ పేర్ని నాని పవన్ కళ్యాణ్ ని విమర్శిచే ముందు నిన్ను నీవు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. పేర్ని నాని నాలుగేళ్ళ వైస్సార్సీపీ ప్రభుత్వంలో మంత్రిగా, ప్రస్తుత ఎం. యల్. ఏ గా మచిలీపట్నం అభివృద్ధి చేయటంలో విఫలం అయ్యావు. నీవా పవన్ కళ్యాణ్ విమరిస్తున్నావు. పేర్ని నాని నీవు బండారు పోర్ట్ నిర్మాణానికి రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, జగన్ రెడ్డితో కలిసి మూడుసార్లు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంతవరకు ఎందుకు బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేయలేదు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పు అని మత్స.పుండరీకం అన్నారు. బందరు పోర్టు నిర్మాణం పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడడానికే పేర్ని నాని వెంపర్లాడుతున్నారు. రాబోయే ఎన్నికల్లో బందరు ఓటర్లు పేర్ని నాని చెప్పులు చూపించేందు సిద్ధంగా ఉన్నారని పుండరీకం అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రని అడ్డుకునేదుకు మీ వైస్సార్సీపీ ప్రభుత్వం చీకటి జి.ఓ (సెక్షన్ 30 ) లు తెస్తున్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయటానికా పవన్ కళ్యాణ్ ముందువుంటారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న జనసేన నాయకులు



**మాడుగుల ( జనస్వరం )** : ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రాయపు రెడ్డి కృష్ణ, మండలం జనసేన పార్టీ నాయకులు ఉగ్గిన త్రినాధ్ అన్నారు. మండలంలోని చౌడువాడ గ్రామంలో ఇటీవల భావన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు భవనం నుంచి కిందపడి గాయాలైన తాపీ మేస్త్రి తుంపాల శంకర్ కు నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు సమకూర్చిన 22,600 రూపాయలను శంకర్ ఇంటి వద్ద ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకొనుటకు జనసేన పార్టీ నాయకులు ముందుంటారు అన్నారు. శంకరు వేగంగా కోలుకొని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో చీడికాడ మండలం జనసేన నాయకులు జీవి మూర్తి. నాయకులు గుమ్మడి సంతోష్. మజ్జి కృష్ణ. పాలిపోయిన సంతోష్ . రాజి నారాయణమూర్తి. కుంచ మణికంఠ. మారపరెడ్డి శివ. కుంచ అంజిబాబు. నాగులపల్లి మహేష్. రాజ చిన్న నాయుడు. చుక్క నారాయణమూర్తి పాల్గొన్నారు.

## అతివేగం ప్రమాదకరం, స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేయండి

**శింగనమల ( జనస్వరం )** : నార్పల గ్రామ పంచాయితీ పరిధిలో గల క్రాసింగ్ వద్ద నాలుగు వైపులా వున్న ప్రధాన మెయిన్ రోడ్ నిత్యం వేల మంది చుట్టుప్రక్కల గ్రామాలకు రాకపోకలు ఈ నాలుగు లైన్ల క్రాస్ రోడ్ లో అతి పెద్ద జనాభా తిరుగుతూనే ఉంటారు. అయితే పొంచి ఉన్న ప్రమాదానికి గల కారణం స్పీడ్ బ్రేకర్లు లేనందున గత రెండు నెలల క్రితం సీఎం పర్యటన సందర్భంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లు తొలగిస్తూ నూతన రోడ్డును ఏర్పాటు చేయడం జరిగింది, పర్యటన జరిగి రెండు నెలలు గడుస్తున్నా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు లేయలేదని,ప్రస్తుతం నాలుగు రోడ్ల కూడలిలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వలన కొన్ని రోజులుగా ప్రతి రోజు అనేక ప్రమాదాలు జరుగుతున్నా సమస్యను ఎవ్వరు పట్టించుకోలేదని నార్పల జనసేనా మండల నాయకులు వాపోయారు. ప్రస్తుతం చిన్న చిన్న సంఘటనలు మాత్రమే జరుతున్నాయని,పెద్ద ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు ఎక్కువగా వున్నా సమస్యాత్మకమైన కూడలి కనుక మీరు చొరవ తీసుకొని కూడలిలో నాలుగు వైపులా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు.అలాగే ప్రభుత్వ బాలుర పాఠశాల మరియు ప్రాథమిక బాలికల పాఠశాల వద్ద ఎంపిడిఓ ఆఫీస్ మరియు దిగుమర్రి క్రాస్ రోడ్ నాలుగు లైన్ల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చెప్పట్టేలా సంబధిత అధికారులకు ఆదేశించాలని జనసేన పార్టీ తరపున అధికారులకు విన్నవించారు. ఎంపీడీఓ దివాకర్ స్పందిస్తూ రోడ్డు భవనాల అధికారుల తో చర్చించి త్వరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, తుపాకుల భాస్కర్,పొన్నతోట రామయ్య,వినోదం లోకేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పల్లెకు ఇంటి ఇంటికి జనసేన కార్యక్రమం

**ఉరవకొండ ( జనస్వరం ) :** జనహితంకోరే జనసేనాని పవన్ కళ్యాణ్ చేపట్టబోతున్న "వారాహి యాత్ర" విజయవంతం కావాలని ఉరవకొండ పట్టణం, పార్క్ నందు గల శ్రీ అభయాంజనేయ స్వామి పాదాల చెంత ఈరోజు ప్రత్యేక పూజా కార్యక్రమం నిస్వార్థ జనసైనికుల సమక్షంలో ఘనంగా జరిగింది. రాష్ట్ర రాజకీయాల్లో మార్పు కోసం, ఓ నూతన అధ్యాయ నిర్మాణం కోసం, ప్రజా సమస్యలపై బలమైన పోరాటం చేసేందుకు వారాహి యాత్రను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఈనెల 14వ తారీకు నుండి అన్నవరం సత్యదేవుడి దర్శనం అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రారంభించబోతున్నారు. కేవలం ఎన్నికల కోసమే ఈ యాత్ర కాదు, ప్రజల బాధలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వారితో మమేకమైఎందుకు, ఇదో చరిత్రలో నిలిచిపోయే యాత్ర కాబోతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అనిశ్చితి పరిస్థితుల నుండి గట్టెక్కాలంటే జనసేన పాలన రావాల్సిందే అని ఆశాభావంతో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఇంకా అనేక వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. పవన్ కళ్యాణ్ గారు ఒక వ్యక్తి గానే ఆత్మహత్య చేసుకున్న వేలాది మంది కౌలు రైతు కుటుంబాలకు ఆపన్నహస్తం అందిస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా చూస్తున్న ప్రజలు ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అనే శక్తిని అందజేస్తే ఇంకెంతో మందికి ఉపయోగకరమైన సేవలు అందిస్తారనే భావన ప్రజల్లో బలంగా నాటుకుంది. ప్రజాధనం ధనం ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా, అప్పులను అదుపు చేస్తూ, అభివృద్ధి బాటలు వేయగల సమర్థ నిజాయితీ నాయకుడు




పవన్ కళ్యాణ్ గారి అనే భావన ప్రజల్లో బలంగా ఉంది. రాష్ట్ర పరిపాలన విధానాల్లో ఖచ్చితమైన జవాబిదారితనం జనసేనతో మాత్రమే సాధ్యమవుతుందని ప్రజల అభిప్రాయ పడుతున్నారని వ్యాఖ్యానించారు. అనంతరం జనసేన కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో నియోజక వ్యాప్తంగా ప్రతి పల్లెకు ఇంటి ఇంటికి జనసేన కార్యక్రమం జనసేన సిద్ధాంతాలు , షణ్ముఖ వ్యూహం, ప్రజలలో మరింతగా తీసుకెళ్లే విధంగా, ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా ఉంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్ర శేఖర్, విడపనకల్ అధ్యక్షులు గోపాల్, వజ్రకరూరు అధ్యక్షులు కేశవ, బెలుగుప్ప అధ్యక్షులు సుధీర్, కుడేర్ అధ్యక్షులు నగేష్, నాయకులు దేవేంద్ర, రాజేశ్, రమేష్, హరి శంకర్ నాయక్, మల్లేష్ గౌడ్, మల్లి కర్జున, మని, ప్రియతమ, రూప నాయక్, ఏర్రిస్వామి, సూర్య నాయక్, భోగేష్ పాల్గొన్నారు.

## రాజంపేటలో జనసేన పార్టీ నాయకుల సమక్షంలో పార్టీలోకి భారీ చేరికలు




**రాజంపేట ( జనస్వరం ) :** పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం పై నమ్మకంతో పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై రాజంపేట నియోజకవర్గంలోని బోయినపల్లి, కూచివారిపల్లి సాతుపల్లి మరియు పలు పంచాయతీల నుండి మరియు రాజంపేట నగరం నుండి 50 మంది పైగా యువత రాజంపేట జనసేన పార్టీ నాయకుల సమక్షంలో జనసేన కండువా కప్పుకొని చేరడం జరిగింది. నాలుగు సంవత్సరాల వైసిపి ప్రభుత్వం లో జరిగే దాస్టికాలను, అరాచకాలను ఎదుర్కోవాలంటే బలమైన నాయకత్వం అవసరమని ఉపాధి లేక విదేశాలకు, పక్క రాష్ట్రాలకు వలస వెళుతున్న యువతకు కేవలం జనసేన పార్టీ అధికారంలోకి వస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందుతుందని, అప్పుల పాలైన రాష్ట్రం మళ్ళీ పునర్వైభవం రావాలంటే జనసేన పార్టీ అధికారం లోకి రావాలని బలంగా నమ్మి యువత జనసేన వైపు అడుగులు వేస్తుంది అని త్వరలో వేలాదిమంది వివిధ వర్గాల నాయకులు , మహిళలు, యువకులు, మేధావులు జనసేన పార్టీలో పార్టీ రాష్ట్ర నాయకుల సమక్షంలో చేరబోతున్నారని రానున్న ఎలక్షన్లలో సరికొత్త నాయకత్వం ద్వారా రాజంపేటలో జనసేన జెండా ఎగురవేసి ప్రజా అవసరాలను తీర్చి, రాజంపేట ను నిజమైన అభివృద్ధి వైపు నడిపిస్తామని రాజంపేట జనసేన పార్టీ నాయకులు బాలసాయి కృష్ణ మీడియా ను ఉద్దేశించి చెప్పారు. పవన్ కళ్యాణ్ గారి పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉంది మరియు రాబోయే కాలంలో పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తామని సుంకేసుల చౌడయ్య, గవ్వలపూరి మునీంద్ర గారు తెలిపారు. పార్టీ లో చేరిన యువత మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పవన్ కళ్యాణ్ గారిని సీఎం అభ్యర్థిగా చూడాలని యువత పేర్కొన్నారు.

## పాయకరావుపేట జనసైనికుల ఆత్మీయ సమావేశం

**పాయకరావుపేట ( జనస్వరం ) :** రాబోయే ఎన్నికలలో జనసేన, తెలుగుదేశం పార్టీ పొత్తులలో భాగముగా పాయకరావుపేట సీటు వంగలపూడి అనితకు కేటాయిస్తే సపోర్ట్ చేసేది లేదని జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెద్దం బుజ్జి స్పష్టం చేశారు. పాయకరావుపేట మండలం, నామవరం గ్రామం గెద్దం బుజ్జి గారి తోటలో జరిగిన జనసేన పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై గెద్దం బుజ్జి మాట్లాడుతూ 2014 ఎన్నికలలో టిడిపి బిజెపి జనసేన పార్టీ పొత్తులలో భాగముగా పాయకరావుపేట టిక్కెట్ వంగలపూడి అనిత కేటాయిస్తే కష్టపడి గెలిపించామని, నెలరోజులు గడవకుండానే నాపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసిందని, నా ఆస్తులు పై సిట్ వేసిందని అలాంటి వారికి మేము ఎలాగూ సపోర్ట్ చేస్తామని ప్రశ్నించారు. అలాంటివారిని అవసరమైతే ఓడిస్తాం కానీ గెలిపించే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. జనసేనకు కేటాయిస్తే కష్టపడి గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారాహియాత్ర అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మూగి




శ్రీనివాస్,గడసాల అప్పారావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటే జన సైనికులు గుండెల్లో ఉన్న ప్రేమ రోడ్డు పైకి తీసుకురావాలని ఓట్లు పడేలా జన సైనికులు కష్టపడి పనిచేయాలని సూచించారు మనందరం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్,గెద్దం కన్నబాబు, పెద్దాడ రమణ, గెద్దం చైతన్య, నార్నరెడ్డి పద్మ, జనసేన సర్పంచ్ పులగపూరి అప్పల నరస, పల్లి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు


## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**బనగానపల్లె, (జనస్వరం) :** బనగానపల్లె పట్టణంలో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆయా పాఠశాలల్లో విద్యార్థులను చదివిస్తున్న వారి తల్లిదండ్రులు కొంతమంది బనగానపల్లె నియోజకవర్గ జనసేనపార్టీ దృష్టికి తీసుకురావడం జరిగింది. జనసేనపార్టీ నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి స్వరూపని కలిసి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు వివిధ రకాల కార్యకలాపాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారని వాటిని అరికట్టి గవర్నమెంట్ చెప్పిన ప్రకారం నిబంధనలు పాటించేలా అలాగే ప్రతి తరగతిలో 25% పేద విద్యార్థులకు సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకొని వాటి వివరాలు బహిర్గతం చేయాలని లేని పక్షంలో జనసేనపార్టీ తరఫున విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జనసేనపార్టీ తరఫున బనగానపల్లె మండల విద్యాశాఖ అధికారి స్వరూపకి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజిత్ రెడ్డి, కృష్ణ బాబు, సుబ్బు, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.


## ఐక్యంగా పనిచేసి నెల్లూరు సిటీలో జనసేన జెండా ఎగరేద్దాం

**నెల్లూరు ( జనస్వరం ) :** జనసేన పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ కార్యాలయంలో కాపు సంక్షేమ సేన నెల్లూరు జిల్లా నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన బెల్లపు వెంకట సుధా మాధవ్ గారి పరిచయ కార్యక్రమం జరిగిన అనంతరం కేతంరెడ్డి వినోద్ రెడ్డి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళల సమక్షంలో పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాపు, బలిజ, తెలగ సంఘాల జేఏసీ నాయకులు అరిగెల సాయిరాం గారు మాధవ్ గారిని పరిచయం చేస్తూ వారి ప్రస్థానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగినటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఆచితూచి అడుగులు వేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు చేరువయ్యేలా షణ్ముఖ వ్యూహాన్ని రూపొందించి తాను అధికారంలోకి వస్తే ఏ ఒక్క సామాజికవర్గం కూడా నష్టపోకుండా ప్రతిఒక్కరికి లబ్ధి కలిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. ఈ లక్ష్యాలు నెరవేరాలంటే రాష్ట్రంలో అధిక సంఖ్యలో నివసించే కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని పవన్ కళ్యాణ్ గారు తెల్పిన విషయాన్ని గుర్తుచేసారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాపులకు పెద్ద దిక్కుగా ఉన్న చేగొండి హరిరామజోగయ్య గారి సలహాలను, సూచనలను పవన్ కళ్యాణ్ గారు అనునిత్యం గౌరవిస్తుంటారని, హరిరామజోగయ్య గారి వంటి పెద్దల దిశానిర్దేశం తమకు ఓ సూచిక అని, నేడు ఆయన ఆశీస్సులతో జిల్లాలో కాపు సంక్షేమ సంఘానికి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన సోదరులు బెల్లపు వెంకట సుధా మాధవ్ గారిని మనస్పూర్తిగా అభినందిస్తున్నామని అన్నారు. రానున్న ఎన్నికలను పవన్ కళ్యాణ్ గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, పోటీ చేసిన ప్రతి చోటా గెలుపే లక్ష్యంగా వ్యూహాలు ఉండబోతున్నాయని అన్నారు. ఇటీవల నెల్లూరు జిల్లా నాయకులతో పవన్ కళ్యాణ్ గారు ఏర్పాటు చేసిన సమావేశంలో నెల్లూరులో గెలవడం తనకెంత ముఖ్యమో పవన్ కళ్యాణ్ గారు తెలిపారని, మనమందరం ఐక్యంగా పనిచేస్తే



నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరడం ఖాయమని, వేరే ఏ ఆలోచనలు లేకుండా కాపు, బలిజ సోదరులందరూ పవన్ కళ్యాణ్ గారి కోసం పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని, ఈ పోరాటంలో అధికార పార్టీ నుండి ఎవరికి ఏ ఇబ్బందులు వచ్చినా తాను అండగా నిలబడతానని, అందరం కలిసికట్టుగా పనిచేసి నెల్లూరు సిటీ నియోజకవర్గాన్ని పవన్ కళ్యాణ్ గారికి బహుమతిగా ఇద్దామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు.

## "మన ఇల్లు – మన జనసేన" కార్యక్రమం నిర్వహించిన రోసనూరు సోమశేఖర్



**సూళ్ళూరుపేట ( జనస్వరం )** : సూళ్లూరుపేట నియోజకవర్గం తడ మండలం మాంబట్టు పంచాయితీలో సుమారు 180 పైగా కుటుంబాలను సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ గారి నాయకత్వంలో జనసేన పార్టీ తడ మండల కార్యదర్శి ఈదూరు కాశీ ఆధ్వర్యంలో మన ఇల్లు – మన జనసేన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి కుటుంబాన్ని కలుస్తూ స్థానిక సమస్యలను ప్రజలను నేరుగా అడగగా డ్రైనేజ్ వ్యవస్థ, అంతర్గత సిసి రోడ్లు నిర్మించాలని, త్రాగు నీరు లాంటి పలు సమస్యలు జనసేన పార్టీ దృష్టికి తీసుకువచ్చి, సామంతులకు ధనవంతులకు మాత్రమే న్యాయం జరుగుతుంది, సామాన్యులకు న్యాయం జరగడం లేదు, వర్షం వస్తే మునిగే మాంబట్టు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది అని స్థానికులు వాపోయారు. అధికారులతో పరిష్కార దిశగా చర్చిస్తామని తెలిజేయయడం జరిగింది, అలాగే జనసేన ప్రభుత్వం రాగానే ప్రతి గ్రామాభివృద్ధి దిశగా బలమైన అడుగులు వేస్తామని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పాలనలో మార్పు తీసుకురావాలి అన్న కోణంలో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి 2024 లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయవలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తడ మండల ప్రధాన కార్యదర్శులు చేని ముని శేఖర్ మరియు పులి దిలీప్ కుమార్, స్థానిక జనసైనికులు ఈదూరు కుమార్, సంజీవ్, నరేంద్ర, వెంకీ, సురేష్, రవి వర్మ, లోకేష్, కిషోర్ తదితరులు పాల్గొని పవనన్న రావాలి పాలన మారాలి అంటూ నినాదాలు చేశారు.

## 61వ రోజుకు చేరిన పవనన్న ప్రజా బాట కార్యక్రమం



**విశాఖపట్నం ( జనస్వరం )** : విశాఖ దక్షిణ నియోజకవర్గం లో పవనన్న ప్రజా బాట కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ప్రతిరోజు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఈ నాటికి 61వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. వాటి పరిష్కార సాధన కోసం కృషి చేస్తున్నారు. అవసరమైన వారికి ఇతోధికంగా సహాయం చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే జనసేన పార్టీ ధ్యేయమని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార సాధన కోసం కోసం ప్రజల తరఫునుంచి పోరాటం చేస్తామని తెలిపారు. ఎటువంటి ప్రయోజనాలను ఆశించకుండా ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిరోజు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. పుష్పవతి అయిన అమ్మాయికి పట్టు బట్టలు, వెండి పట్టీలు అందించారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా 41వ వార్డు, లోని పుష్పవతి అయిన అమ్మాయి జెస్మిత కు పట్టు బట్టలు, వెండి పట్టీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు అంతోని శేఖర్, రామారావు, ప్రసాద్, అప్పారావు, సూర్యనారాయణ, ప్రసాద్, మనోహర్, సునీత,వర, శ్రీదేవి , రాజేశ్వరి , ఝాన్సీ, మంగ, దుర్గ, కుమారి, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులను దుర్భాషలాడిన వైసీపీ నాయకులను అరెస్ట్ చేయాలని డిమాండ్



**ఆత్మకూరు ( జనస్వరం )** : ఎస్ పేట మండల జనసేన పార్టీ అధ్యక్షులు అక్బర్ భాష గారిని దుర్భాషలాడిన వైసిపి నాయకులను, నేటి వరకు అరెస్టు చేయనందుకు నిరసనగా ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి డి.ఎస్.పి గారి ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం డిఎస్పీ గారికి నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ జన సైనికులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడం చేతగాక ప్రశ్నించిన వాడిపై ఏదో ఒక విధంగా వ్యక్తిగతంగా దాడి చేయాలని చూడడం వైసిపి నాయకులకు పరిపాటిగా మారిపోయింది అన్నారు. ఈ క్రమంలోనే జనసేన పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ బాషా గారిని మైనారిటీ నాయకుడు అయిన కారణంగా నువ్వు పాకిస్తాన్ వాడివని,నానా రకాలుగా దుర్భాషలాడిన విషయం అందరికీ తెలిసినదే. ఈ విషయమై స్థానిక ఏఎస్పేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం కూడా జరిగింది. ఫిర్యాదు చేసి దాదాపుగా వారం గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు నిందితులను అరెస్ట్ చేయడం గానీ విచారించడం గాని జరిగిన పాపాన పోలేదు. భారతీయులందరికీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి రాజ్యాంగంలో సమాన హక్కులు కల్పించినప్పటికీ, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి వారికి మాత్రమే ప్రత్యేక హక్కులు ఉన్నాయి అన్న చందంగా పోలీసులు తయారవడం వింత కొలిపిస్తుంది. చట్టాన్ని కాపాడవలసిన పోలీస్ వ్యవస్థ ఈ విధంగా నిర్వీర్యమైపోయి చేష్టలుడికి చూస్తుండడం ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది. నిన్న పిఠాపురంలో జరిగిన సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న నేరపూరిత రాజకీయాలపై ధ్వజమెత్తరం జరిగింది. రేపు 2024 లో జరిగే సాధారణ ఎన్నికల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఏర్పడుతుందని ఈ అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని హెచ్చరించిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైసిపి పాలనలో దగా పడిన ప్రజల గొంతుకై జనసేన పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆత్మకూర్ జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అక్బర్ బాషా,డబ్బుగొట్టు నాగరాజ, సురేంద్ర, వంశీ, చంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది.

## పేర్ని నాని ఫోటోకు చెప్పులు దండవేసి ఆగ్రహం వ్యక్తం చేసిన జనసేన నాయకులు

**విజయనగరం ( జనస్వరం )** : వైఎస్సార్సీపీ మాజీ మంత్రి పేర్ని నాని పవన కళ్యాణ్ పై చెప్పులు చూపించి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఉదయం జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు నేతృత్వంలో పేర్ని నాని ఫోటోకు చెప్పులు దండవేసి, పేర్ని నాని మాటలు వెనక్కి తీసుకోవాలని,నానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ మాజీ మంత్రి పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలని,లేని పక్షంలో చెప్పుల వర్షంతో నాని ని ముంచుతమాని గట్టిగా హెచ్చరించారు. ముందుగా పవన్ కళ్యాణ్ ఏ సందర్భంలో వైసీపీ నాయకులకు చెప్పు చూపించారో తెలుసుకోవాలని, పవన్ ను రెచ్చగొట్టేందుకు దత్తపుత్రుడని,ప్యాకేజీ స్టార్ అని ఊరకుక్కల్లా వైసిపి నాయకులంతా తప్పుడు వ్యాఖ్యలు చేయడం వలనే పవన్ కళ్యాణ్ ఆరోజు అధారం లేకుండా తప్పుడు కూతలు కూస్తే చెప్పుతో కొడతామని అన్నారు. పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో కౌలు రైతులకు కోట్లాది రూపాయలు సహాయం చేస్తున్నారని, ఎప్పుడూ దమ్ముకోసం మాట్లాడే ఈ దమ్మున్న వైసీపీ నాయకులు పవన్ సహాయంలో కొంతైనా చేసి దమ్మున్న నాయకులమని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఆదాడ మోహనరావు, జనసేన ఝాన్సీ వీర మహిళ మాతా గాయిత్రి,నాయకులు వంక నరసింగరావు,దంతులూరి రామచంద్ర రాజు, త్యాడ రామకృష్ణారావు(బాలు), ఎల్. రవితేజ, ఎంటి రాజేష్, పిడుగు సతీష్, పి.రవీంద్ర, తోటపాలెం వాసు, ఎం. పవన్ కుమార్, వి.నవీన్ కుమార్, సాయి, భార్గవ్, అభిలాష్ , అప్పలనాయుడు, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## మహిళల భద్రతకు ప్రాధాన్యమిచ్చే ప్రభుత్వాన్ని తీసుకొని వద్దాం




న్యూస్ ( జనస్వరం ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన జెండా పట్టుకున్నానని, వార్డు మెంబర్ గా పోటీలో ఉన్నానని మా ఇంటికి రెండు సార్లు వైసీపీ గుండాలు వచ్చి, దళిత మహిళనని చూడకుండా నా మీద దాడి చేశారు. పోటీ నుంచి పక్కకు తప్పుకోవాలని లేకుంటే నా ఒక్కగానొక్క కొడుకును చంపేస్తామని బెదిరించారు. నాపైనే దాడులు చేసి పోలీసు కేసులతో వేధించారు.. నేనెక్కడా బెదరలేదు. పోటీ నుంచి వెనకడుగు వేయలేదు. చివరకు 45 ఓట్ల మెజారిటీతో వైసీపీ అభ్యర్థి మీద వార్డు మెంబర్ గా గెలిచాను.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, రామేశ్వరం పంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసిన గెలిచిన కె.సూర్యకుమారి తెగువ ఇదీ.. ఇది కేవలం ఒక్క సూర్యకుమారి విజయమే కాదు.. ఇలాంటి తెగువ చూపి, జనసేన పార్టీకి ప్రతికూల పరిస్థితుల్లో సైతం అండగా నిలిచిన వీర నారీలెందరో.. ఇంకెందరో ఉన్నారు. వారందరినీ వారిని విడతల వారీగా కలుస్తానని గతంలోనే ప్రకటించిన జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ జనసేన వారాహి విజయయాత్రలో భాగంగా వారిని కలుసుకుంటున్నారు. గురువారం గొల్లప్రోలులో పిఠాపురం నియోజకవర్గం పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన వీర మహిళలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుండి పార్టీని నడిపించిన వీర మహిళల వివరాలను, వారి రాజకీయ ఆకాంక్షలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి గల కారణాలు, ఆ సమయంలో ఎదురైన అనుభవాలను వీర మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "జనసేన పార్టీకి వీర మహిళల బలం విలువైనది. ఎన్నికల్లో ఓటమి, గెలుపు అనేది కాదు. పోరాటం ముఖ్యం. ప్రజల తరపున గళమెత్తడమే ప్రధానం. ఓటమి నుంచి వచ్చే గెలుపు స్ఫూర్తి పాఠాలు నింపుతుంది. చేసిన గొప్ప ప్రయత్నం ఎప్పుడు వృథా కాదు. గొప్ప ఆశయ సాధన కోసం మీరు ముందుకు నడిచారు అన్నదే ప్రధానం. జనసేన పార్టీ మధ్యతరగతి పార్టీ. సాధారణ యువత, మహిళలు మన పార్టీకి ప్రధాన ఆస్తి. జనసేన పార్టీ ఆశయాలు, విధానాలు మధ్యతరగతి వారికి అనుగుణంగా ఉంటాయి. చాలా తొందరగా పార్టీని వారు సొంత పార్టీగా భావిస్తారు. దీనికి అనుగుణంగానే వీర మహిళలు సైతం తెగువచూపి ముందుండి నడుస్తారు. ప్రజా పోరాటాలు చేయడంలో వీర మహిళా స్ఫూర్తి జనసేన పార్టీకి ప్రధానం. నాయకత్వం అనేది బాధ్యత. ప్రజలకు ఏదైనా మేలు చేయాలని తలంపుతో మీరంతా జనసేన పార్టీని వేదిక చేసుకున్నారు. దానిని కచ్చితంగా సాధించి తీరుతాం. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆడపిల్ల రక్షణకు జనసేన ప్రభుత్వంలో తప్పనిసరిగా భరోసా ఉంటుంది. ఓటమి చెందిన సమయంలోనే సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా నిలిచి, ఆడబిడ్డకు ఆపత్కాలంలో జనసేన పార్టీ అండగా నిలబడింది. మీ అందరి సూచనలు సలహాలతో మహిళలు, ఆడపిల్లల రక్షణకు ఎలాంటి విధానాలు తీసుకురావాలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ఎంతో నైపుణ్యం ఉన్న యువతులు నేటి సమాజంలో లెక్కకు మించి కనిపిస్తున్నారు. విభిన్న రంగాల్లో వారు చూపుతున్న ప్రతిభ అమూల్యం.. అపురూపం. అలాంటి వారికి కచ్చితంగా జనసేన పార్టీ ప్రభుత్వంలో దారి చూపిస్తాం. మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేసే బాధ్యత తీసుకుంటాం" అన్నారు.

## కష్టం చెప్పుకొంటే కక్షగట్టి చంపేస్తున్నారు

**న్యూస్ ( జనస్వరం )** : వారాహి విజయ యాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తుందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కష్టం చెప్పుకొంటే కక్షగట్టి మరి ఈ ప్రభుత్వం చంపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలని ఆకాంక్షించారు. గురువారం పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలంలో జనవాణి- జనసేన భరోసా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కత్తిపూడి జంక్షన్ లో వారాహి విజయయాత్రకు దిగ్విజయంగా శ్రీకారం చుట్టాం. అన్ని నియోజకవర్గాలు తిరిగి స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకోవడమే ఈ యాత్ర ముఖ్యోద్దేశం. సమస్య గురించి తెలుసుకోవడం కంటే... నేరుగా బాధితుల దగ్గరకు వెళ్లి వారి ఆవేదన వింటే దానికి వచ్చే స్పందన వేరుగా ఉంటుంది.

### * ఆ యువతి ఆవేదనే జనవాణికి శ్రీకారం

జనసేన పార్టీ జనవాణి కార్యక్రమం నిర్వహించడానికి ఒక యువతి ఆవేదనే కారణం. భద్రత పేరుతో తాడేపల్లిలో ముఖ్యమంత్రి నివాసానికి ఆనుకొని ఉన్న ఇళ్లను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కూల్చేసింది. సరైన వసతి కల్పించకుండానే బాధితుల ఇళ్లు తొలగించారు. ఈ విషయాన్ని వైసీపీ అభిమాని, ప్రభుత్వ వాలంటీర్ అయిన స్థానిక యువతి ఒకరు నాకు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై నేను స్పందించడంతో వారం రోజుల తరువాత కొంతమంది వ్యక్తులు వాళ్ల అన్నయ్య మార్కెట్ కు వెళ్తుండగా కిడ్నాప్ చేసి నాలుగు రోజుల తరువాత చంపేశారు. చనిపోవడానికి ముందు రోజు ఒంగోలు ఉన్నానని చెప్పిన వ్యక్తి .. మరుసటి రోజు శవమై కనిపించాడు. కష్టం చెప్పుకుంటే ఈ ప్రభుత్వం చంపేసింది. ఆమె కార్చిన కన్నీరే జనవాణి కార్యక్రమం పెట్టడానికి కారణమైంది. కరోనా సమయంలో మాస్కులు లేవన్నందుకు డాక్టర్ సుధాకర్ గారిని చనిపోయేలా చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రశ్నించిన ఓ తల్లిని మానసిక స్థితి బాగోలేదని నింద వేసి కాకినాడ ఆస్పత్రిలో పడేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే వ్యవస్థలను వాడుకొని భయపెట్టడం ఆవేదన కలిగించింది. చైతన్యవంతులైన ప్రజలు స్పందించకపోతే అరాచకం రాజ్యమేలుతుంది.

### * జీతాలు కంటే కరెంటు ఛార్జీలు ఎక్కువ

ఈ రోజు జనవాణిలో పంట కాలువలు, రిజర్వాయర్ ఆధునికీకరణ సమస్యలు, మట్టి మాఫియా ఆగడాలు, మత్స్యకార సమస్యలు, రెల్లి కార్మికుల సమస్యలు ఇలా దాదాపు 34 అర్జీలు వచ్చాయి. ముఖ్యంగా యువత ఉద్యోగ అవకాశాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలో దాదాపు 2 వేలకు పైగా సాఫ్ట్ వేర్ కంపెనీలు ఉంటే హైదరాబాద్ లో దాదాపు 1500కు పైగా కంపెనీలు ఉన్నాయి. మన రాష్ట్రంలో వంద కూడా లేవని చెబుతున్నారు. వర్క్ ఫ్రం హోమ్ చేద్దామంటే తమకు వచ్చే జీతాలు కంటే కరెంటు బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన ప్రతి పిటిషన్ ను అధ్యయనం చేస్తాం. సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపించి సమస్యకు పరిష్కారం లభించేలా ప్రయత్నం చేస్తాం.

## గోదావరి జిల్లాల్లోని 34 సీట్లలో ఒక్కటీ వైసీపీకి దక్కకూడదు

**న్యూస్ ( జనస్వరం )** : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక భూమిక పోషించే ఉభయ గోదావరి జిల్లాల్లోని 34 అసెంబ్లీ స్థానాల్లో వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఒక్కస్థానం కూడా దక్కకూడదు. వైసీపీ రహిత గోదావరి జిల్లాలుగా మారాలి. దానికోసం వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున బలమైన వ్యూహం ఉండాలి. దానికి జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పూర్తిస్థాయి ప్రణాళికతో సంసిద్ధమవ్వాలని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం కాకినాడలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ '' డబ్బు, పేరు కాదు.. జనసేన పార్టీ శ్రేణులను బలమైన ఆలోచనా విధానం కలిపింది. మొదటి నుంచి ఓ నిర్దుష్ట విధానంలో నేను బతకాలని అనుకున్నాను. క్రమశిక్షణతో పాటు సమాజాన్ని చదువుతూ ముందుకెళ్లగలిగాను. నిత్యం నా మనసు బరువుగా ఉంటుంది. ప్రజలు నా దగ్గరకు వచ్చి చెప్పే వేల వేదనలు నిత్యం వింటూ, రాత్రి వేళ వారి గురించి ఆలోచిస్తూ బరువెక్కిన గుండెతో నిద్రపోతాను. నాకు వ్యక్తిగతంగా ఎలాంటి ఇబ్బందులు లేవు... ప్రజల వేదనలు, వారి కన్నీటి గాథలే నన్ను మరింత రాటు దేల్చాయి. ఘోరమైన ఓటమి తర్వాత కూడా నేను నిలబడి ఉన్నానంటే వారికి ఏదైనా మేలు చేయాలన్న బలమైన సంకల్పమే ముందుకు నడిపిస్తోంది. నాకు డబ్బు వ్యామోహం లేదు. డబ్బు మనిషిగా మారితే పోరాట బలం పోతుందని బలంగా నమ్మేవాడిని. పీడితుల కోసం బలమైన భావజాలం ఉండాలని, అది నిర్దుష్టంగా ఉండాలని నమ్మే వ్యక్తిని. పార్టీ కోసం నిత్యం వేలాది మంది పనిచేస్తున్నారు. జనసేన పార్టీకి కోట్లాది మంది మద్దతు ఉంది. అందరినీ నేను కలవకపోవచ్చు. మీరు మాత్రం నా ప్రతినిధులుగా వారిని కలవండి. ప్రజల కష్టాలను వినే నాయకుడే భవిష్యత్తులో బలంగా మారతాడు. నన్ను చూసి ఓట్లు వేస్తాం అనే స్థాయి నుంచి, మిమ్మల్ని చూసి ఓట్లు వేస్తాం అనే స్థాయికి ప్రజలను తీసుకురావాలి. వారి కష్టాల్లో, కన్నీళ్లలో జనసేన ప్రతినిధులుగా మీరు తోడుగా ఉండాలి.

### * త్యాగాలతో కూడిన బాధ్యతే నాయకత్వం

నాకు చేగువేరా స్ఫూర్తి అని పదేపదే ఎందుకు చెబుతాను అంటే తన ప్రాంతం.. తన మనుషులు కాని వారి కోసం ప్రాణత్యాగం చేసి అమరుడయ్యాడు. నాయకత్వం అంటే త్యాగాలతో నిండిన బాధ్యతగా నేను భావిస్తాను. కేవలం హడావుడి చేస్తే నాయకులు కాలేరు. నాతో రెండుసార్లు ఫొటోలు దిగితే నాయకత్వం రాదు. ప్రజల్లో ఉండి, వారి కోసం బలంగా పనిచేసి, పార్టీ భావజాలాన్ని విస్తరిస్తారో కచ్చితంగా మీకు గుర్తింపు లభిస్తుంది. సాధారణ ప్రజల బాధలు, వారి సమస్యలు చాలా దగ్గరగా వినాలని నాకు మనసులో బలంగా ఉంటుంది. అయితే అభిమానుల తాకిడి దాన్ని అడ్డుకునే అవకాశం ఉంది. నేను సినిమా నటుడికి కాకపోయి ఉండే బలమైన రాజకీయ నాయకుడిని అయ్యేవాడిని. జనసేన పార్టీని తపనతో నడుపుతున్నాను. దీనివెనుక బలమైన భావజాలం, సిద్ధాంతం ఉన్నాయి. నన్ను యువత నమ్ముతున్నారంటే అది కేవలం భావజాలం కలిపిన ఓ సున్నితమైన బంధం. దాన్ని మీరు కొనసాగించాలి. యువత నమ్మితే సిద్ధాంతం కోసం ప్రాణాలివ్వడానికి అయినా సిద్ధంగా ఉంటారు. ఏ గొప్ప నాయకుడి చరిత్ర చూసినా ఎన్నో త్యాగాల మిళితం అయి ఉంటాయి.

### * అధికారం పోతుందనే భావనే క్రూరంగా మార్చేస్తుంది

అధికారం చేజిక్కించుకునే నాయకులు క్రూరంగా మారిపోతారు. అన్ని ఎట్టి పరిస్థితుల్లో విడిచి వెళ్ళకూడదు అని బలంగా భావిస్తారు. అధికారం నిలబెట్టుకునేందుకు ఎంతకైనా తెగిస్తారు. బాలు సినిమా సమయంలో ఓ ఐపీఎస్ అధికారి నా దగ్గరకు వచ్చి మీ కుటుంబంలో ఎవరైనా రాజకీయ పార్టీ పెట్టాలని భావిస్తున్నారా అని అడిగారు.. ఎందుకు అని నేను అడిగితే మీ కుటుంబానికి కాస్త హాని తలపెట్టే అవకాశం ఉందని చెప్పారు. రాజకీయాల్లోకి



మా కుటుంబం వస్తే అప్పట్లో అధికారంలో ఉన్న నాయకులకు భవిష్యత్తులో ఇబ్బంది కలుగుతుందని, మేం రాజకీయాల్లోకి రావడం లేదని చెప్పించేందుకు మా ఇంటి ఆడబిడ్డల మీద విపరీతమైన దుష్ప్రచారం చేసేందుకు రంగం సిద్ధం చేశారు. రాజకీయాల్లో పదవి పోతుందనే భయం చాలా చెడ్డది. తమకు హానీ చేస్తారని తెలిస్తే, కడుపులోని బిడ్డను కూడా చంపేందుకు వెనుకాడరు. ప్రస్తుతం జనసేన పార్టీ వచ్చే ఎన్నికల్లో బలంగా ఉంది. అధికారం నుంచి వైసీపీ పాలకులను గద్దె దించే దిశగా పయనిస్తోంది. ఇలాంటి సమయంలో వారు ఏం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నారు. నాకు ప్రాణహాని ఉంది. సుపారీ గ్యాంగులను ప్రత్యేకంగా దింపారనే సమాచారం ఉంది. కచ్చితంగా భద్రతా నియమాలను నాయకులతో పాటు జనసైనికులు, వీర మహిళలు తప్పనిసరిగా పాటించాలి. నేటి వైసీపీ పాలకులు అధికారం కోసం ఏం చేయడానికి అయినా సిద్ధమే. నన్ను భయపెట్టే కొలది నేను మరింత రాటు దేలుతాను.